ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

Bullet Edition

ఆదివారం, 16 జూన్ 2024 | www.prajaaswaramdaily.com | 2PM



గుంటూరులో ఫ్లెక్సీ కలకలం..

గుంటూరులో వెలిసిన కొడాలి నాని ఫ్లెక్సీ టాక్ ఆఫ్ ద టౌన్‌గా నిలిచింది. కుప్పం అసెంబ్లీలో బాబు గెలిస్తే, ఆయన కాళ్ల వద్ద పడి ఉంటానని వైసీపీ నేత కొడాలి నాని సవాల్ విసిరారు. కుప్పంలో చంద్రబాబు రికార్డు విజయంతో గెలుపొందడంతో కొడాలి నాని మాత్రం ఎక్కడా అంటూ టీడీపీ శ్రేణులు గుంటూరులో ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు.

పట్టు చిక్కేనా!

పరిపాలనలో తన మార్క్ చూపని సీఎం రేవంత్‌రెడ్డి

- ఆరు నెలలైనా గాడినపడని వ్యవస్థలు
- ఎటూ తేలని రుణమాఫీ
- రేషన్ కార్డులు కోసం ఎదురుచూపులు
- అస్తవ్యస్తంగా ఎరువులు, విత్తనాల పంపిణీ
- పాఠ్యపుస్తకాల పంపిణీలో పొరపాట్లు
- ఉచిత కరెంట్, పింఛన్లపైనా అస్పష్టత

హైదరాబాద్, జూన్ 16 (ప్రజాస్వరం): తెలంగాణలో పరిపాలన ఇంకా గాడిన పడలేదు. ప్రభుత్వం ఇంకా కిందా మీదా పడుతోంది. ప్రతీ విషయంలోనూ వివాదాస్పదమవుతోంది. మద్యం బ్రాండ్ల విషయంలో ఏం జరిగిందో అంతా గందరగోళంగా మారిపోయింది. అధికారంలోకి వచ్చిన తర్వాతే పాఠ్యపుస్తకాలు ప్రింటింగ్ చేసినా.. అందులో సీఎం కేసీఆర్ అంటూ పేజీలు ముద్రించారు. అవి పంపిణీకి వచ్చే వరకూ ఎవరూ గుర్తించలేదు. మరో వైపు గత ప్రభుత్వంలో అవినీతి పై జరుగుతున్న విచారణల్లో ఒకరు ముందు.. మరొకరు వెనక్కి లాగుతున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులోనూ ప్రభుత్వానికి క్లారిటీ లేకుండా పోయింది. ఇక వానాకాలం ప్రారంభమవుతున్న వేళ పరువులు, విత్తనాల కోసం రైతులు రోడ్డెక్కుతున్నారు. అరు గ్యారెంటీల అమలు కూడా ఇంకా పూర్తికాలేదు. రుణమాఫీ ఎటూ తేలలేదు. పింఛన్లు, రేషన్ కార్డుల విషయంలోనూ ప్రజల నుంచి అసంతృప్తి వ్యక్తమవుతున్నది.

ఈ మొత్తం వ్యవహారాలన్నీ చూస్తే సీఎం రేవంత్ రెడ్డికి ప్రభుత్వంపై పూర్తి పట్టు లేదన్న అభిప్రాయం కలుగుతుంది.

సమాచారం కరువు

ముఖ్యమంత్రి అంటే ఓ వ్యక్తి కాదు. వ్యవస్థ. మొత్తం వ్యవహారాలపై ఎప్పటికప్పుడు సమాచారం ఉండాలి. ప్రభుత్వాన్ని ఒంటి చేత్తే నడిపించగలగాలి. తన కనుసన్నల్లో పాలన చేయగలగాలి. లేకపోతే ప్రతి ఒక్కరూ ఓ సీఎంలా వ్యవహరిస్తారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అదే జరుగుతోంది. మంత్రిత్వశాఖల్లో ఏం జరుగుతుందో సీఎంకు తెలియడం లేదు. ముఖ్యంగా ఎక్సైజ్ శాఖలో కొత్తగా ఎలాంటి లిక్కర్ షాపులకు అనుమతులివ్వ లేదని ఆబ్కారీ శాఖ మంత్రి గత నెలలో ప్రకటించారు. మంత్రి ప్రకటించిన వారం రోజులకే ఇతర రాష్ట్రాల బీర్ల కంపెనీలకు సరఫరాకు ఆబ్కారీ శాఖ గ్రీన్ సిగల్ ఇచ్చింది. ప్రతి పక్షాలతోపాటు స్వపక్షంలోనూ తీవ్ర వ్యతిరేకత రావడంతో వాటి అనుమతులను తాత్కాలికంగా నిలిపివేశారు. నిబంధనల మేరకే సోమ్ డిస్టిలరీ కంపెనీకి మద్యం సరఫరా చేసేందుకు అనుమతిస్తామని ఎక్సైజ్ శాఖ మంత్రి వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఈ అంశంపై ముఖ్యమంత్రికి సమాచారం లేదని.. అందుకే త్వరలో ఎక్సైజ్ శాఖపై నమ్మక చేయాలనుకుంటున్నారని అంటున్నారు. స్కూల్ బస్సు పై గందరగోళం ప్రభుత్వం నిర్వచించి ఆరు నెలలకుపైగా అవుతోంది. ఈ విధాని విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో బుధవారం పాఠశాలల్లో ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులకు అధికారులు పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్ లు పంపిణీ చేశారు. అయితే, విద్యాశాఖ వీటిలో ముందుమాట మార్చకుండానే కొత్త బుక్స్ ముద్రించింది. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందిస్తున్నామన్న ఉత్సాహంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి పేర్లతో పాఠ్య పుస్తకాల్లో ముద్రించి పంపిణీ చేశారు.

పాఠ్యపుస్తకాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్, మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, కడియం శ్రీహరి, సంచాలకులు జగదీశ్వర్ పేర్లు ఉన్నాయి. 24 లక్షల పుస్తకాల్లోని ముందుమాటలో మార్పులు చేయకుండా రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి(ఎస్ సీఈఆర్ టీ) అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహించారు ఈ విషయం సోషల్ మీడియాలో రావడంతో పాఠశాల విద్యాశాఖ ఆగమేఘాల మీద ఆయా పుస్తకాలను వెనక్కి తీసుకోవాలని ఆదేశించింది. కానీ తర్వాత ఆ పేజీ వరకూ స్టిక్కర్లు అంటించాలని చెప్పింది. ఈ వ్యవహారం అంతా గందరగోళంగా మారింది. చివరికి ప్రభుత్వ పాఠ్యపుస్తకాల విభాగం డైరెక్టర్ శ్రీనివాసచారి, ఎస్ సీఈఆర్ టీ డైరెక్టర్ రాధారెడ్డిలను తొలగిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి.

వేగం లేని విచారణలు

గత ప్రభుత్వంలో అనేక అవకతవకలు జరిగాయని విచారణలకు ఆదేశించారు. అందులో వేగం లేకపోవడం వెనుక ప్రభుత్వంలోని వివిధ స్థాయిల వ్యక్తులు జోక్యం చేసుకోవడమే అన్న వాదన వినిపిస్తోంది. ముఖ్యంగా ఫోన్ ట్యాపింగ్ కేసు ఎటు వైపు తిరుగుతుందో ఎవరికీ అర్థం కావడం లేదు. చివరికి అది కోల్డ్ స్టోరేజీకి చేరిందన్న వాదన వినిపిస్తోంది. ఈ కేసు దర్యాప్తు విషయంలో అనేక మంది జోక్యం చేసుకున్నారన్న గుసగుసలు కాంగ్రెస్ లో ఉన్నాయి. అలాగే కాళేశ్వరం, విద్యుత్ ఒప్పందాలపై జరిగుతున్న విచారణల్లోనూ అదే పరిస్థితి. స్వయంగా కొంత మంది ఇంజినీర్లు ఎలీ కాన్వరెన్స్ పెట్టుకుని కాళేశ్వరం విషయంలో అందరం ఒకే మాట చెబుతామని ఒప్పందానికి వచ్చారని బయటపడింది. ఏదో జరుగుతోందని.. అది ముఖ్యమంత్రి దాకా వెళ్లడం లేదని రాజకీయవర్గాలు అంటున్నాయి. రేవంత్ సీఎం అయినప్పటికీ పలు శాఖల్ని సీనియర్లు నిర్వహిస్తున్నారు. వారి శాఖల్లోనే వివాదాలు ఉన్నాయి. ముఖ్యంత్రిగా రేవంత్ అస్సలుటికీ బాధ్యుడు.. కానీ, ఆయన ప్రభుత్వంపై పట్టు పెంచుకోవడానికి అనేక సవాళ్లు ఎదురవుతున్నాయి. పాలనతో తమదైన ముద్ర వేయకపోతే రేవంత్ నాయకత్వ సామర్థ్యంపై విమర్శలు ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

టెన్షన్.. టెన్షన్

మెదక్ బంద్ ప్రశాంతం

పోలీసుల పహారాలో పట్టణం

భారీగా బలగాల మోహరింపు

మెదక్, జూన్ 16 (ప్రజాస్వరం): పట్టణంలో బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. శనివారం జంతువధ విషయంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ ఏర్పడడంతో ఇవాళ బీజేపీ బంద్ కు పిలుపునిచ్చింది. చర్చక, వాణిజ్య సముదాయాలు స్వచ్ఛందంగా మూతపడ్డాయి. ఘర్షణల నేపథ్యంలో పోలీసులు భారీగా మోహరించారు. గొడవలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.

సిగ్గుచేటు..

మెదక్ లో చోటు చేసుకున్న ఘర్షణపై జీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రియాక్ట్ అయ్యారు. ఈ మేరకు అదివారం ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ. గడిచిన తొమ్మిదినరేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ ఎలాంటి మత పరమైన ఘర్షణలో లేకుండా ప్రశాంతంగా ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే లా అండ్ ఆర్డర్ ఉందా అని ప్రశ్నించారు. గతంలో ఎప్పుడూ మతపరమైన కార్యకలాపాలు లేని ప్రశాంతమైన మెదక్ పట్టంలో ఇప్పుడు అస్తవ్యస్తంగా మారడం నిజంగా సిగ్గుచేటన్నారు.

ట్రెయిన్లో మామాజీ..

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఢిల్లీ నుంచి భోపాల్‌కు రైలులో ప్రయాణించారు. భార్యతో కలిసి శతాబ్ది ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించారు. రైలులోని ప్రయాణికులతో మాట్లాడారు, పిల్లలను ఎత్తుకున్నారు.

నగరంలో రేవు ట్రాఫిక్ ఆంక్షలు

బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో రేవు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ప్రత్యేక ప్రార్థనలు జరిగే మిరాలం, ఈద్గా పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించనున్నారు. పాతబస్తీలోని పలు రోడ్లను ఉదయం 8 నుంచి 11.30 వరకు వాహనాలను మళ్లిస్తున్నట్లు వెల్లడించారు.

గంజాయి విక్రయిస్తున్న ముఠా అరెస్ట్

హైదరాబాద్, జూన్ 16 (ప్రజాస్వరం): హైదరాబాద్‌లో గంజాయిని విక్రయిస్తున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి రూ.60లక్షల విలువైన 164 కిలోల గంజాయిని సౌత్ వెస్ట్ జోన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 2 కేసుల్లో ఆరుగురు సభ్యుల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితుడు ధరావత్ రవిపై గతంలో కూడా పోలీసు కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. ఒడిశా నుంచి హైదరాబాద్‌కు గంజాయిని తరలిస్తుండగా పక్కా సమాచారంతో దాడులు చేసి పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు.